# గోదారి

మధురాంతకం రాజారాం

సర్వీసులో చేరింది మొదలు రిటయర్ య్యే దాకా ఒక ఉద్యోగి స్థానచలనమన్న మాట లేకుండా ఒకే వూళ్ళో వుండిపోయాడంటే ఆమాట వినడానికి కాస్త విడ్డూరంగా వుంటుంది. అయినా ఈమాట అక్షరాలా నిజం. ఆ వూరిపేరు మల్లెలమడుగు. ఆ ఉద్యోగిపేరు మణవాళయ్య.

మల్లెలమడుగు కోసం దేశపటంలో వెదికి లాభముండదు. జిల్లాపటంలోనైనా ఆ వూరు కానరావడం సందేహమే! పాదలేపనం ప్రవరాఖ్యుణ్ణి తీసుకెళ్ళి 'మిన్నులుపడ్డ చోట పారవేసిందంటారు గదా' ఉద్యోగం మణవాళయ్యను తీసుకెళ్ళి మల్లెలమడుగులో పారవేసింది. ఒక్కటే తేడా. ప్రవరుడు అగ్నిదేవుడి పుణ్యమా అని స్వగ్రామానికి తిరిగి రాగలిగాడు. మణవాళయ్య నూనెలో పడ్డ ఈగలా మల్లెలమడుగులోనే వుండిపోయాడు.

తిరుపతి నుంచి మదనపల్లి వెళ్ళే తారురోడ్డుపైన బాకరాపేట కనుమ దాటిన తర్వాత ఇరవై అయిదో మైలురాయి దాపున ఊడల మఱ్ఱి దగ్గర బస్సు దిగి ఈశాన్యంగా నాలుగు మైళ్ళదూరంగా మట్టిబాట వెంట నడిస్తే మల్లెలమడుగు కనిపిస్తుంది. చుట్టూరా కొండలు. మధ్యలో ఊరు. తీరా ఊరిలో అడుగుపెట్టే దాకా అక్కడొక వూరుందని తెలియదు. అంగవంగ కళింగ వంటూ లెక్కకెక్కిన దేశాలు యాభై ఆరని గదా అనుకోడం! మల్లెలమడుగును గురించి తెలిసినవాళ్ళు దాన్ని యాభై ఏడో దేశమంటారు....

మణవాళయ్య ఒంటిగాడుగా మల్లెలమడుగు వెళ్ళిన తర్వాత బ్రిటీషువాళ్ళు భారతదేశం నుంచి వెళ్ళిపోయారు. భారతావనికి స్వాతంత్ర్యం వచ్చినట్టు చెప్పుకున్నారు. జవహర్లాలు నెహ్రూగారు ప్రధానమంత్రి అయ్యారు. ఎన్నికలు జరిగాయి. ప్రణాళికలు అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వాలు మారాయి. అయితే దేశంలో ఎన్నెన్ని మార్పులు జరుగుతున్నా మణవాళయ్య మాత్రం నాటికీ నేటికీ ఒక్కలాగే వుండిపోయాడు. అదే నాలుగు మూళ్ళపంచ. అదే అరచేతుల చొక్కా. అవే చెప్పులులేని పాదాలు. కాదంటే అప్పుడు దుక్కలా వుండేవాడు. ఇప్పుడు బాగా బక్కచిక్కిపోయాడు. తల గూడా బట్ట కట్టింది. కళ్ళకు చత్వార మొచ్చింది. అద్దాలు వేసుకుంటేగానీ అక్షరాలు కనిపించవు.

మణవాళయ్య దుక్కలా వుండడానికిన్నీ, బక్కచిక్కిపోవడానికిన్నీ మధ్య ముప్పై అయిదేళ్ళు గడచిపోయాయి.

మల్లెలమడుగనే వూరికి నలభై మైళ్ళ దూరంలో పెంటపాడన్న యింకొక వూరుంది. ఆ వూరిలోని ఒక కుటుంబంలో అయిదుగురన్నదమ్ముల నడుమ మూడోవాడుగా పుట్టాడు మణవాళయ్య. తండ్రి పేరు రంగరామానుజయ్య. ఆయన వృత్తి పౌరోహిత్యం. అందుకు కావలసిన మంత్రాలు గనుక నేర్చుకుంటే తన కొడుకులయిదుగురూ దేశంపైనబడి కులవృత్తి ద్వారా పొట్టబోసుకోగలరన్నది రంగరామానుజయ్య నమ్మకం. మణవాళయ్య తండ్రి యిష్టానికి వ్యతిరేకంగా నాలుగుమైళ్ళ దూరంలో వున్న ఓ చిన్నబస్తీకి వెళ్ళి, ఉచితంగా చదువుకునే వెసులు బాటుండడంతో అక్కడొక హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో ఎనిమిదో తరగతి దాకా చదువుకున్నాడు. ఆ తర్వాత తిరుపతిలో వారాలు చేసుకుంటూ టీచర్స్ ట్రెయినింగ్ ముగించాడు. మల్లెలమడుగులో పంచాయితీబోర్డు స్కూలు మూతపడివుందని తెలిసి. తండ్రితో చెప్పకుండానే ఆ వూరు వెళ్ళి పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారిని దర్శించాడు.

"మా వూళ్ళో పట్టుమని నాలుగు నెలలున్న అయ్యవారెవరయ్యా పంతులూ! నువు మాత్రమే ముంటావులే! ఇంతకుముందున్న అయవారెళ్ళిపోయి ఆరునెల్లయింది. అయితే ఏమయింది? ఏమీ రాలేదు. పొద్దు పుట్టడం లేదా! వంటలు కావడంలేదా, నిద్ర పట్టడం లేదా, ఏం తక్కువైందని! అయినా ఎద్దులు కొట్టి, ముద్దలు తినే నాయాండ్లకు చదువెందుకయ్యా పంతులూ! నువ్వెళ్ళిపో'' అన్నాడు ప్రెసిడెంటు ఎల్లారెడ్డి.

"అయ్యో, నేనలాంటి వాణ్ణి కానండీ! నేను దేనికాడ పడుండమంటే దానికాడే పడుండేవాణ్ణి. పోను పోను నా సంగతి మీకే తెలుస్తుంది" అన్నాడు మణవాళయ్య.

ఇదేమిటో తెలుసుకోవలసిందే నన్నట్టుగా తల పంకిస్తూ "సర్లే, నీకంతగా యిష్టంగా వుంటే నాదేంపోయింది! ఉండిపో. రేపుదయమే బడి తెరువు" అన్నాడు ఎల్లారెడ్డి.

మొదటి నెలజీతం పజ్జెనిమిది రూపాయల్లో ఎనిమిది రూపాయలు తన ఖర్చు కుంచుకుని, మిగిలిన పది రూపాయలూ యింటికి మనియార్డరు చేశాడు మణవాళయ్య.

పారంపైన సంతకంచేసి డబ్బు చేతికి తీసుకుంటూ రంగరామానుజయ్య మేరు పర్వతంపైన కూచున్నట్టుగా మురిసిపోయాడు.

ఆడా మగా పిల్లా జల్లా అంతా కలిసి పదిహేనుమందికి తక్కువగాకుండా వున్న కుటుంబం రంగరామానుజయ్యది. ఆ కుటుంబానికి పది రూపాయలవల్ల పెద్దగా ఒరిగేదేమీలేదు. కానీ రాబడి అన్న తర్వాత ఎంత కొంచెమైనా రాబడేగదా! పది రూపాయలతో ఒక జత పంచలు కొనుక్కోవచ్చు. ఓ చీర కొనుక్కోవచ్చు. ఒక మూట వడ్లు కొనుక్కోవచ్చు. మణవాళయ్యగూడా పదేళ్ళు పొడుగునా ప్రతినెలా పదో పదిహేనో పంపిస్తూనే వచ్చాడు. కాలకాలం అలాగే పంపిం

గలిగేవాడు కూడా! కానీ తానింక కొద్ది లలో పరలోకానికి టికెట్టుకొనుక్కోబోత దనగా రంగరామానుజయ్య ఒక పొర పనిచేశాడు. అదే మణవాళయ్యకు చెయ్యడం.

ఒక సులోచన కన్ను గీటింది. ఒక బింబాధరి మజ్జిగ చెంబు చేతికిస్తూ పెట్టింది. ఒక అలివేణి చీకటి పడ్డాక తోటలోకి రమ్మని చెవిలో వూదింది. ఏ పరాగాన్నయినా పట్టించుకున్న వాడేనా వాళయ్య! తాను చేసిన తప్పేమిటో తె పోయినా అతడు తండ్రి విధించిన కిమన్మకుండా భరించాడు.

తత్ఫలితంగా మంగతాయారు రావి కొచ్చింది.


భార్య కాపురానికి వచ్చిన కొ మణవాళయ్య తన ప్రయోజకత్వాన్నిగు పరిమితుల్నిగురించి ఆమెకు నికరమై జ్ఞానం కలిగించాడు. తాను చే హయ్యర్‌గ్రేడ్ మాష్టారు గిరీ. తన దన చాలా తక్కువ. తమ చుట్టూరా బాటున్న మారాజు లెందరో వున్నారు. వాళ్ల కట్టే బట్ట కట్టి. వాళ్ళు తినే తిండితిని. వాళ్ళతో తులతూగడం తమవల్ల నయ్యేపని గాదు. తన తోక బెత్తడేనని గ్రహించడం గొర్రెకు చాలా మంచిది. కుక్క నక్కలా వుండడం కోసం వాతలు వేసుకోడం శుద్ధ దండగ....

పెద్ద పెద్ద ఆశలు పెట్టుకోకుండా, లేని పోని హంగులకోసం ప్రాకులాడకుండా తన అభిమతానికి అనుగుణ్యంగా నడచుకునే భార్య దొరకడం మణవాళయ్య అదృష్టమేనని చెప్పొచ్చు. కానీ వుండి వుండీ రెండు మూడేళ్ళ తర్వాత ఒకనాడామె 'నెల తప్పి నట్టుందండీ' అంటూ ఒక కొత్త వర్తమానాన్ని భర్త చెవిలో వేసింది. మణవాళయ్య కొంచెం తబ్బిబ్బు పడిపోయినా తమాయించుకుని 'అలాగా! బిడ్డ వుండడం గూడా మంచిదేలే తాయారూ! సంతానంలేని ఆడమనిషిని గొడ్రాలు అంటారు' అంటూ భార్యకు కాస్త సంతృప్తి కలిగించడానికి ప్రయత్నించాడు.

అయితే రెండు మూడేళ్ళ కొకసారి మళ్ళీ మళ్ళీ తాయారు యిదేమాట సెలవిస్తూ రావచ్చునని మాత్రం మణవాళయ్య అప్పట్లో అనుకోలేదు. భగవంతుడనే సర్వజ్ఞుడు గొప్ప బుద్ధిమంతుడని గదా లోకమంతా అనుకోడం! మరైతే స్తోమతకు తగినంత సంతానాన్ని మాత్రమే ప్రసాదించవలసిన బాధ్యత ఆయనపైన లేదా? తల వ్రాతలు రాసేపనిలో ఒక్కొక్కప్పుడు ఆదమరుపుగా వుండిపోయి కొన్ని కొన్ని పొరబాట్లు చేసేస్తుంటాడేమో! లేకపోతే తన కయిదుగురు బిడ్డలా?

బిడ్డల 'క్వాంటిటీ'లోనే గాక, 'క్వాలిటీ'లో గూడా తన కన్యాయమే జరిగినందుకు మణవాళయ్య ఎంతగానో నొచ్చుకునేవాడు. వరుసగా నలుగు రాడ బిడ్డలు. చిట్టచివర వుడుబోతుకాయలా ఒక మగపిల్లాడు. తన సంపాదనతో తానీ కుటుంబాన్ని పోషించుకు రావడంతో సరిపోదు. ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు గూడా చేయాలి. అబ్బే 'కూడా' ఎందుకు? ఆడపిల్లలకు చేయవలసిందల్లా పెళ్ళిళ్ళే!

సహించక తప్పని కష్టపరిస్థితులు. పరి



ష్కరించడానికి వీలుకాని క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు మానవుడు 'ఇతః పరం బెరుగ' నంటూ ఏదైనా ఒక శక్తిని నమ్ముకోడం మామూలే! మణవాళయ్య మల్లెల మడుగును నమ్ముకున్నాడు. నీళ్ళు పోసిన చెట్టే నీడ నివ్వాలి. పచ్చిక మేసిన గొడ్డే పాలివ్వాలి. మల్లెల మడుగే తన కొండ దారి చూపించాలి....

ఒకటా, రెండా, ముప్పై ఐదేళ్ళ సేవకదా! ఆమాత్రం నెనరుంచకపోతా?

మణవాళయ్య ఉద్యోగంలో చేరేనాటికి బడి పంచాయితీ బోర్డువారి యాజమాన్యంలో వుండేదా. ఆ తరువాత కొంతకాలానికే తాలూకాబోర్డు నిరవాకం క్రిందికి మారింది. కాలక్రమాన జిల్లాబోర్డుకు, జిల్లాపరిషత్తుకు బదిలీ అయింది. ఆపైన పంచాయితీసమితి ఏలుబడి క్రిందికి వచ్చింది. రాజులెందరు మారినా కిరీటం మారనట్టు, ఇంద్రులెందరు మారినా శచీదేవి మారనట్టు మణవాళయ్య మాత్రం మల్లెల మడుగులోనే పడి పోయాడు.

అందుకు కారణాలు రెండు.

ఉపాధ్యాయ మాత్రుడెవడూ మల్లెల మడుగుకు రావడానికి ప్రయత్నించకపోవడం ఒకటి. ఇంతకంటే ప్రజలమైన కారణం రెండోది.

తాను చేస్తున్నది మాష్టారు వుద్యోగం ఒక్కటేనని, తన విధుల్ని ఆమేరకు మట్టు గించుకోడం అవసరమనీ మణవాళయ్య కలలోనైనా అనుకున్నవాడుకాదు. ఏ పదికో, పదకొండుకో వచ్చి పడుకుంటే తెల్లవారు జామున నిద్రలేచేవరకు మాత్రం అతడు ఇంటి మనిషి. మిగిలిన సమయాల్లో ఊరి మనిషి. పనియొక్క ఉచ్ఛనీచాలు పాటించకుండా, పురమాయించినవారి తాహతును గురించి విచారించకుండా సర్వజనులకూ, సర్వవేళల్లోనూ అతడు 'సమయ సంజీవి'లా ఉపకరించేవాడు.

'ఏమయ్యా పంతులూ! ప్రామిసరీ...' అనేసరికి 'అలాగేనండీ! సరేనండీ! ఇదిగో, వస్తున్నానండీ' అంటూ యింటికివెళ్ళి అట్టా, కలమూ చేతికి తీసుకుని చక్కా ఎవరైతే తనను పిలిచారో వాళ్ళయింటి అరుగుపైకే వచ్చేస్తాడు మణవాళయ్య. అప్పుతీసుకునే చదువుర్రాని ఏబ్రాసివాడికి బొటన వ్రేలి గుర్తు వేయడమెలాగో బోధిస్తాడు. అతగాడు కాస్తా బింకానికి పోయి 'నాకు చదువొచ్చు నండీ' అంటే, ముందుగా వేసే కాగితంపైన అతడిచేత సంతకం పెట్టించుకుని, తర్వాత బాండు బిళ్ళపైన చేవ్రాలు చేయనిస్తాడు. ఇంత బాధ్యతాయుతంగా ఋణపత్ర రచనా కార్యక్రమాన్ని నిర్వర్తించిన తర్వాత 'పదిలంగా వుంచండి బాబూ!' అంటూ అప్పిచ్చిన ఖామందును హెచ్చరిస్తూ సెలవు పుచ్చుకుంటాడు.

డబ్బు సంపాదించి, వడ్డీ గుంజుకోవాలన్న ఆసక్తితో అప్పులిస్తున్నంత మాత్రాన ఋణదాతకైనా పెద్దగా అక్షర పరిజ్ఞానం వుంటుందనుకోడానికి వీల్లేదుగదా! అందుకని మణవాళయ్య విధిగా నెలకొక పర్యాయమైనా అతడి యింటికి వెళ్ళి ఏయే బాండుకు ఎంతెంత వడ్డీ అయిందో, ఏయే ప్రోనోటుకు ఎన్నాళ్ళు వాయిదావుందో వివరిస్తాడు. ఒక్కొక్కప్పుడు యెకాయెకిని అప్పు తీసుకున్నవాడి యింటికివెళ్ళి 'ఏమయ్యో! ఇప్పుడే నీ బాండు చూచొస్తున్నాను. దానికి రెండు


దీపావళి శుభాకాంక్షలతో

పిన్నమనేని వెంకటరత్నం

కాళేశ్వరరావు రోడ్, గవర్నర్ పేట,

విజయవాడ - 520 002.

ఫోన్: 61691; రెసిడెన్స్ ఫోన్: 73410

మెసర్స్ పద్మనాయక ఇండస్ట్రీస్, మంచిర్యాల.

(సాల్ట్ గ్లేజ్డు పైప్స్ మరియు ఫిట్టింగ్స్ తయారీదారులు)


వారికి డిస్ట్రిబ్యూటర్లు

మరియు

నైసర్ మరియు పారివేర్ సానిటరీ వేర్, ఆస్బెస్టాస్, జి. ఐ., సి. ఐ. పైప్స్ మరియు ఫిట్టింగ్స్'

హెచ్ అండ్ ఆర్ జాన్సన్ గ్లేజ్డ్ టైల్స్, కాప్స్టెన్ వాటర్ మీటర్లు మొదలగు వాటికి

స్టాకిస్టులు మరియు హోల్‌సేల్ డీలర్లు




నెలలకన్నా వాయిదాలేదు. వెంటనే ఖ్లి
రాయించడమో, బేబార్ చెయ్యడ నా
మంచిది. అలాకాకుండా అవతల ఆ మా జు
కోర్టు కెక్కేదాకా వూరుకున్నావో నీ క ప
గుల్లకావడం ఖాయం' అంటూ హెచ్చ చి
వస్తాడు.

'మా అల్లుడి కొక ఉత్తరం రా లి
గదయ్యా' అంటూ ఒక గ్రామ ప్రము ఖు
తన అభీష్టాన్ని బయటపెడితే, మణవా య్య
అందుకు కావలసిన డబ్బిప్పించ ని
పోస్టాఫీసుకు వెళ్ళి కార్డో, కవరో ట్టు
కొస్తాడు. ఈయన తిరిగి వెళ్ళిన సమయ కి
జాబు వ్రాయించదలచుకున్న పెద్దమనిషి డు
కున్నారని తెలిస్తే ఆయన నిద్రలేచే కా
వేచివుంటాడు. పూర్వాపరాల క్రమాన్ని ల్లి
క్రిందులుచేసి ఆయన చెప్పిన వర్త నా
న్నంతా శ్రద్ధగావిని, ఆ వివరాలన్నీ తన
మనస్సులో తానే 'ఎడిట్' చేసుకుని, ఆ
వుత్తరం రాసి పోస్టు చేసేసరికి గంట డు
కావస్తుంది. 'మధ్యాన్నం భోజనాని నా
రాకుండా ఏమైపోయార'ని సాయం లం
తాయారడిగితే మణవాళయ్య ఆమె అ యి
కళ్ళావికి జాలిపడిపోతూ 'అ ంటి
తాయారూ! గవరయ్యగారి అల్లుడికి బు
రాస్తున్నాను గదా!' అంటూ బిక్క గం
పెడతాడు.

నవమాసాలు నిండిన అయినింటిక ల్ని
ఆసుపత్రిలో చేర్చాలన్నా, మూడు కాళ్ళ
ముసలాయన కంటి ఆపరేషన్ చేయి ుకో
వాలన్నా, అబ్బాయిని హైస్కూల్లో 'అ ట్'
చేయాలన్నా అందుకోసం బడికి సెల పెట్టి
మణవాళయ్య పట్టణానికి బయ డం
తప్పనిసరి!

మల్లెల మడుగుకు ఆరుమైళ్ళ దూ ంలో
ట్రంకురోడ్డు కవతల పుల్లంపేట అనే
వూరుంది. పుల్లంపేటలో ప్రతి ఆది మూ
పెద్ద సంత జరుగుతుంది. పూజారి గుడికి
వెళ్ళడమైనా తప్పవచ్చునేమోగానీ, మణ
వాళయ్య పుల్లంపేట సంతకు ళ్ళడం
తప్పదు. ఉదయాన్నే ఒక రెడ్డి తల్ని
కేకేసుక రమ్మంటాడు. 'ఏమయ్యా య్యా
వారా! రేపు మామిడి కలుపు తీ డానికి
కూలీ లొస్తారు. రెండుశేర్లు పొగా! దుగ్గు
తెచ్చిపెడతావా?' అంటాడు. ఒక ముడు
బీడీ బండుల్, డజ నగ్గిపెట్టెలు తీసుక
రమ్మంటాడు. 'మా అబ్బోడికి దేవర
పెట్టాలి! నా బంగారు సామివి కదూ! నాలుగు
టెంకాయలు తెచ్చిపెట్టు బాబూ!' అని ఒకా
విడ బ్రతిమాలు కుంటుంది. చాకలి సుబ్బన్న
అర్థరూపాయికి బట్టలసోడా తెచ్చిపెడితే చాలు
నని గింజుకుంటాడు. జ్వరంనుంచి కోలు
కుని వథ్యం పుచ్చుకుంటున్న కుమారుడి
కోసం ఓ ఘరానా కుటుంబీకుడు డజను చీనీ
పళ్ళు తెచ్చిపెట్టమంటాడు. ఇకపోతే నడి
మింటి నాగలింగానికి ప్రతి ఆదివారమూ
పావలా నశ్యం తెచ్చిపెట్టడం ఉల్లంఘించ
డానికి వీల్లేని రివాజు.

సంతంతా కలయతిరిగి, ఎవరెవరికి
ఏయే వస్తువులు కావాలో అన్నింటినీ కొను
క్కుని, మళ్ళీ ఒకదానితో ఒకటి కలిసి
పోకుండా పదిలంచేసుకుని మణవాళయ్య
మల్లెల మడుగుకు తిరిగొచ్చేసరికి బాగా
చీకటి పడిపోతుంది.

'కొబ్బరినూనె లేక తలదువ్వుకుని రెండు
నెలలైంది. ఈ సంతలోనైనా తెచ్చారా, చేతు
లాడించుకుంటూ వచ్చేశారా?' అంటుంది
తాయారు.

'తెచ్చేవాణ్ణే తాయారు! ఈరోజు మోత
ఎక్కువైపోయింది. ఇంకా భుజాలు నొప్పి
పెడుతున్నాయనుకో! వచ్చేవారం తప్ప
కుండా తెస్తాను' అంటాడు మణవాళయ్య.

మల్లెల మడుగులో ఊరికి నడుమగా ఓ
భజనగుడి వుంది. అదెప్పుడో రెండుమూడు
తరాల క్రిందట కట్టినగుడి. దానికి మళ్ళూ,
మాన్యాలు వున్నాయో లేవో ఆ దేవుడికే
తెలియాలి. ఆ దేవుడి దీనావస్థను చూస్తుంటే
మణవాళయ్యకు కడుపు తరుక్కుపోతుంది.
గుడిలో దీపం వెలగకపోతే అతడికి తన
పుట్టి ఏదో మునిగిపోయినట్టుంటుంది. అతడు
ఇంటింటికీ వెళ్ళి ఈ వూరికిది తగదని మొర
బెట్టుకుంటాడు. జగన్నాథుడైన రామచంద్ర
మూర్తిపట్ల యింత నిరాదరణ వహించడం
మంచిదిగాదని మనవి చేసుకుంటాడు.

"వెళ్ళి ఎవరితో చెప్పుకోవాలో వాళ్ళతో
చెప్పుకోవయ్యా! మా దగ్గరికొచ్చి ఏడుస్తా
వెందుకు?"—అంటారు గ్రామపౌరులు.

"అబ్బో, మన మొకరికి చెప్పగతిగిన
వాళ్ళమా? తెలియవలసిన వాళ్ళకు తెలియలేదనే
అనుకోండి! మనం ఊరుకోవచ్చా? ఇంటి
కొక గరిటెడు నూనె పోస్తే నెలరోజులు
గుళ్ళో దీపం పెట్టొచ్చునే! మొదట నేను మా
యింట్లో పోసుకొస్తాను, ఆ తర్వాత మీరు
పోయించండి. నేను గుళ్ళో దీపం పెడతాను,
నాలుగు పువ్వులో, తులసీదళాలో తీసికొచ్చి
పూజచేస్తాను. ఇంత బెల్లం ముక్కనైవేద్య
మిస్తాను. పాపం. అంతకన్నా దేవుడికేం
కావాలి చెప్పండి!"

ఊళ్ళో ఎవరికైనా కష్టనష్టాలెదురైతే
మణవాళయ్య వాళ్ళను గురించి దిగులుపడే
వాడు. గుడిలో శ్రీరాముడి కెదురౌతున్న
దురవస్థను గురించి ఆలోచిస్తూ కుమిలి
పోయేవాడు. అలాంటి మణవాళయ్యకు ...
చిన ఒకటిరెండేళ్ళ నుంచీ తనను గురించి
తానే దిగులుపడవలసిన అవశ్యకత ఏర్ప
డ్డైంది.

ఏంలేదు! ప్రతిఉద్యోగికీ ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే సంఘటనే! యాభై యిదేళ్ళొచ్చేసరికి రిటయిర్మెంటు పుచ్చుకోక తప్పదు.

గడువు దగ్గరికొచ్చేసరికి మిగిలిన జీవితం నిశ్చితంగా గడిచిపోవడానికి గాను ఏదైనా ఒక ఆసరా వుండడం అవసరం. కొందరికి భూములుంటాయి. కొందరికి డబ్బుంటుంది. కొందరికి చేతికెదిగి వచ్చిన కొడుకులుంటారు—ఏ దిక్కూ లేని వాడు మణవాళయ్య.

ప్రావిడెంటు ఫండులో ఎక్కువభాగం అప్పుగా తీసుకుని అతడు ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళి చేశాడు, మిగిలిన డబ్బు వెయ్యో, అయిదువందలో చేతికి రావచ్చు.

ఈపాటి మూల ధనంతో తాను కుటుంబాన్ని పోషించుకు రావడంతోనే సరిపోదు. ఇంకా యిద్దరు కూతుళ్ళకు పెళ్ళి చేయాలి. కొడుక్కు విద్యాబుద్ధులు చెప్పించాలి.

పగలంతా బాగా అలసిపోయి వుంటాడు గనుక మణవాళయ్యకు రాత్రుల్లో పడుకోగానే నిద్రొస్తుంది. ఏ రాత్రి వేళప్పుడో ఉలుకు వులిక్కిపడ్డట్టుగా మేలుకుంటాడు. భవిష్యత్తును గురించిన ఆలోచనలు 'ఝు'మ్మంటూ అతడి మనసు చుట్టూ ముసురుకుంటాయి. ఇక నిద్ర అంతటితో చెల్లు!

ఎందుకైనా మంచిదని అతడొకసారి స్వగ్రామం వెళ్ళొచ్చాడు. తండ్రిపోయి చాలా సరే, పెద్దన్నయ్య కూడా గతించాడు. చిన్నన్నయ్య ఏదైనా సలహా యిస్తాడేమోనని మణవాళయ్య ఆశ.

"ఒరేయ్ మణవాళయ్యా! ఎట్టి పరిస్థితిలోనూ మల్లెలమడుగును విడిచిపెట్టొద్దు. ముప్పైఅయిదేళ్ళుగా అక్కడే వున్నావు. నీ జీవశక్తినంతా ఆ వూరికే ధారపోశావు. కరణాన్నీ, మణేగారినీ మంచిచేసుకుని ఎక్కడైనా నాలుగెకరాల నేల పట్టా చేయించుకో! అదేమీ కుదరకపోతే మరేదైనా దారిచూపించమని ఊరి పెద్దలనే అడుగు. ఇంతకాలం ఊరిని నమ్ముకుని బ్రతికావుగదా, నీకు వాళ్ళేదైనా మార్గం చూపించక పోరు..." అన్నాడు చిన్నన్నయ్య.

ఆ ఆశనే గుండెలో దీపంలా వెలిగించి పెట్టుకుని, ఊళ్ళో పెద్దమనుషులందరినీ కలిసి విడిగా కదిపి చూచాడు, మణవాళయ్య. అయిదారుగురు కలిసివున్నప్పుడు గూడా ఈ ప్రస్తావన తీసుకొచ్చాడు.

చీకటిలో నుంచీ ఆశాకిరణం చొచ్చుకుని వచ్చినట్టుగా ఏమారాజైనా ఒకమంచి మాట సెలవిస్తాడేమోనని ఎంతో ఆతురతగా వేచి వున్నాడు.

రిటయిరు కావడానికింక కొద్దిరోజులు మాత్రమే వ్యవధి వుందనగా ఒకనాటి సాయంకాలం బడి నుంచీ యింటికి తిరిగొస్తున్నాడు మణవాళయ్య. భజనగుడి ముంగిట కూర్చున్న భైరవయ్య గొంతెత్తి పిలిచాడు.

మణవాళయ్య పరుగెనడకగా వెళ్ళి భజన గుడి ఎదుట నిలబడిపోయాడు.

"ఏమయ్యా, మణవాళయ్యా! నీకోమాట చెప్పనా?" అన్నాడు భైరవయ్య.

భైరవయ్య బాగా జరుగుబాటున్నవాడు. పైపెచ్చు నోరున్నవాడు. హైస్కూల్లో గూడా ఒకటి రెండేళ్ళు చదువుకుని అంతో యింతో దొక్కశుద్ధి వున్నవాడు. సాధారణంగా గ్రామంలో అతడి మాటకు తిరుగుండదు.

మణవాళయ్య ముఖంలో వెలుగుతెరలు విడిదిచేశాయి. కళ్ళల్లో కొత్త ఆశలేవో మిలమిలలాడాయి.

"చెప్పండి" ఉద్విగ్నుడైపోతూ అడిగాడు.

"చెబుతే నువ్వు జడుసుకుంటావేమో! అయినా చెప్పేస్తున్నాను. నువ్వీ వూరికెంత బాకీపడి వున్నావో తెలుసా?"

మణవాళయ్య ముఖం వెలవెలపోయింది. నోట తడి ఆరిపోయింది. శిఖరం నుంచీ తల్లక్రిందులుగా అగాధంలోకి కూలి పోతున్నవాడిలా అతడు భైరవయ్య వైపు అయోమయంగా చూడసాగాడు.

చిత్తుకాగితం పైన అంకెలేవో గిలికి గిలికి ఫలితాంశం వచ్చేసినట్టుగా భైరవయ్య హఠాత్తుగా తల పైకెత్తాడు.

"నువ్వీ వూరికొచ్చి ఎంతకాలమైందో చెప్పగలవా?"

"వచ్చే జూన్‌కు ముప్పై అయిదు నిండుతుంది...."

"అప్పటికీ యిప్పటికీ జీతం పెరుగుదల?"

"దాదాపు యిరవై రెట్లు దాకా పెరిగినట్టే లెక్క!"

"పోనీలే, సరాసరిగా నేలకు రేండు వందలే ననుకుందాం, నెలల్లో గూడా కొన్ని తోసేసి నాలుగు వందలే లెక్కకు తీసుకుందాం. రెండొందల్ని నాలుగొందల్తో గుణిస్తే ఎంతొస్తుందో చెప్పనా? ఎనభై వేలు...."

మణవాళయ్య ముఖంలో కత్తివేటుకు నెత్తురు చుక్కలేదు. భైరవయ్య మాత్రం చెప్పుక పోతున్నాడు.

"ఇక్కడ మల్లెలమడుగంటూ ఒక వూరే లేదనుకో, అపైన ఒక బడికి సరిపడేటంత మంది పిల్లలు లేరనుకో—ఇంతడబ్బు కళ్ళ జూచివుండడం నీతరంగాదు. ఏమంటావు?"

మణవాళయ్య సజీవమానవమూర్తిగాదు. వట్టి స్తంభీభూత శిలావిగ్రహం!

"అదేటయ్యా మహానుభావా! నీవాలకం చూస్తుంటే అలాగే భూమిలోకి దిగబడి పోయేటట్టున్నావు! మరేం భయపడొద్దు. అప్పుచెల్లించమని నిన్నేమీ అడగడం లేదులే! విషయం నీకు తెలిసి వుండడం కోసమని చెప్పాను. అంతేలే. వెళ్ళిరా!"

* * *

రిటయిరైన మరునాటి ఉదయం మణవాళయ్య కాపుర ముండినయింట్లో జన సంచారంలేదు. తాళం లేకపోవటం వల్ల ఎవరో తలుపు ముందుకు తోసి చూచారు. అయ్యవారినట్టిల్లు అన్నమాటకు వ్యాఖ్యాన ప్రాయంగా యిల్లు సర్వశూన్యంగా వుంది. సకుటుంబంగా సామానులతో సహా అతడు రాత్రికిరాత్రేప్పుడో యిల్లు, వూరుకూడా వదిలి పోయి వుంటాడని ఊహించుకోడానికి వీలయింది.

అయితే అతడెందుకలా వెళ్ళిపోయాడో, ఎక్కడికి వెళ్ళాడో, మిగిలివున్న జీవితకాలం ఎలా వెళ్ళదీస్తాడో ఆలోచించినవాళ్ళు లేరు.

